ప్రభాత
# కడప-అన్నమయ్య
తెలుగు వాణిజ్య దినపత్రిక
# వార్త
బుధవారం 22 అక్టోబర్ 2025

## భక్తులకు ఆకర్షిస్తున్న శివపార్వతుల ఆకృతులు

**గాలివీడు, అక్టోబర్ 21(ప్రభాతవార్త):**



మండల కేంద్రం పెద్దూరులోని ఓ ముస్లిం వ్యక్తి నివాసంలో శివపార్వతుల ఆకృతులు పోలిన పుట్ట ఉండటం భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. వివరాలలోకి వెళ్లితే.. గాలివీడు పట్టణంలోని పెద్దూరు బ్రాహ్మణవీధిలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నుండి వంద మీటర్ల దూరంలో ఉన్న శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయానికి వెళ్లే దారిలో ఓ ముస్లిం కుటుంబం నివాసం ఉంటోంది. ఆ ఇంటిలో రెండు గదులు ఉండగా మొదటి గదిలో కిరాణా షాపు నిర్వహిస్తుండగా రెండవ గదిలో దాదాపు 3 అడుగుల ఎత్తు గల ఈ పుట్ట సహజసిద్ధంగా వెలసిందని వారు చెబుతున్నారు. అయితే గతంలో పలుమార్లు పుట్టను తొలగించే ప్రయత్నం చేసినప్పటికీ యధావిధిగా మళ్లీ పుట్ట పూర్వరూపం సంతరించుకోవడంతో ఇది దైవస్వరూపంగా భావించిన వారు పుట్టకు పూజలు చేస్తూ అలాగే ఉంచారు. అయితే అప్పుడప్పుడు పుట్టవద్దకు పొడవాటి నాగపాము వచ్చి వెళ్తుంటుందని, ఎవరికీ హానీ చెయ్యదని కుటుంబసభ్యులు చెబుతున్నారు. ఎవరికైనా కడుపు నొప్పి, తలనొప్పి వంటి అనారోగ్య సమస్యలు వస్తే స్వల్పంగా పుట్ట మన్నును తీసుకుంటే ఉపశమనం కలుగుతుందని చుట్టుపక్కల వాళ్లు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉండి

## ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలి

మంత్రి మండిపల్లి...

**రాయచోటి, అక్టోబర్ 21, ప్రభాతవార్త**




జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిన కలెక్టర్ మరియు అధికారులు అన్నమయ్య జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ (08561293006) ఏర్పాటు చేసినట్టుగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్ లో 24 గంటలు సిబ్బంది ఉండేలా ఏర్పాట్లు చేశామని, సహాయక చర్యల కోసం కంట్రోల్ రూమ్ ను సంప్రదించవచ్చని మంత్రి పేర్కొన్నారు.

# అమరవీరుల త్యాగాలను ప్రజలందరూ గుర్తుంచుకోవాలి

**రాయచోటి టౌన్ అక్టోబర్ 21: ప్రభాత వార్త**



పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రజలందరూ గుర్తుంచుకోవాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా మంగళవారం ఉదయం జిల్లా పోలీసు పెరేడ్ మైదానంలో మంత్రివర్యులు సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అమరులైన పోలీసు వీరులకు మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఎస్పీ ధీరజ్ జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఘనంగా నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, 1959 అక్టోబర్ 21 న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సీఆర్పీయఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి తమ ప్రాణాలు అర్పించారని, వారి ధైర్యాన్ని మరియు త్యాగాన్ని స్మరించుకోవడానికి, మరియు యూనిఫామ్ ధరించి, దేశానికి సేవ చేస్తున్న వారి సేవలను గుర్తించుకోవడానికి అక్టోబర్ 21 న పోలీసు సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. భారతదేశానికి చైనా, పాకిస్తాన్ తదితర దేశాలతో గల సరిహద్దులలో ప్రమాదం ఎప్పుడు ముంచుకొస్తుందో తెలియని పరిస్థితులు ఉన్నాయని, ఆ సరిహద్దులలో పర్వతశ్రేణులు, మంచు కొండలు వంటి క్లిష్ట పరిస్థితులు ఉంటాయని, అయినప్పటికీ మన జవానులు దేశ రక్షణలో నిరంతరం మునిగి ఉంటారన్నారు. రాష్ట్రంలోని పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజల భద్రతకు భరోసా కల్పించడంలో, చట్టాలను పరిరక్షించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణలో మాత్రమే కాకుండా రాత్రిపూట పెట్రోలింగ్, ట్రాఫిక్ ను నియంత్రించడం, మెడికల్ ఎమర్జెన్సీలు, ప్రకృతి వైపరీత్యాలు తదితర అంశాలలో ముఖ్య పాత్ర పోషిస్తారన్నారు. వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలన్దిస్తామని తెలిపారు. వారి త్యాగాలను మరచిపోకూడదని, వారి అంకితభావం రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా చూసుకోవాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేసారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగనిరతికి ప్రతి సంవత్సరము అక్టోబరు 21వ తేదీన పోలీసు అమరవీరుల దినముగా పరిగణిస్తున్నామన్నారు. దేశభద్రత కోసం పగలనక, రేయనక, విధినిర్వహణలో ఉన్న కానిస్టేబుళ్ళు, అధికారులు విధులను విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా వారు తమ ప్రాణ త్యాగాలను, సేవలను సింహావలోకనం చేసుకుంటూ సేవల అర్థాన్ని పరమార్థాన్ని గుర్తిస్తూ కొనియాడుట మనందరి కర్తవ్యము అన్నారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, కరుడుగట్టిన మతోన్మాదం మితిమీరిపోతున్న ప్రస్తుత తరుణంలో పోలీసు వృత్తి ప్రాణాలతో చెలగాటం అని తెలిసి కూడా వాటిని లెక్కచేయక ప్రజాసేవలో నిమగ్నం అవుతున్నామన్నారు. అగ్నిప్రమాదాలు, తుఫాన్ (సైక్లోన్స్)లు సంభవించు సందర్భాలలో పోలీసుల పాత్ర చాలా ఉందని, ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కోవిడ్ మహమ్మారి నుంచి ప్రజలను కాపాడే క్రమంలో పోలీసులు ఫ్రంట్ లైన్ వారియర్స్ ఉన్నారన్నారు. ఈ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న పోలీసులను కోరేది ఏమంటే మనమందరం కష్టపడి ప్రజా రక్షణలో నిమగ్నమై ప్రజల యొక్క ఆస్తులను, వారి ప్రాణాలను కాపాడుతూ వారికి అవసరమైనప్పుడు మనము ఉన్నాము అని వారికి భరోసా ఇచ్చినప్పుడే, అమరులైన పోలీసులకు నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలు కోల్పోయి అమరులైన పోలీసులు అందరికీ జోహార్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**రాయచోటి, అక్టోబర్ 21: ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ (08561293006) ఏర్పాటు చేసినట్టుగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్ లో 24 గంటలు సిబ్బంది ఉండేలా ఏర్పాట్లు చేశామని, సహాయక చర్యల కోసం కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## కంట్రోల్ రూమ్ ఏర్పాటు: సబ్ కలెక్టర్

**మదనపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త**



భారీ వర్షాల నేపథ్యంలో మదనపల్లెలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు సబ్ కలెక్టర్ కళ్యాణి పేర్కొన్నారు. మంగళవారం రాత్రి సబ్ కలెక్టర్ ఓ ప్రకటన లో తెలిపారు. మదనపల్లె రెవిన్యూ డివిజన్ లో 21 నుండి 24వరకు భారీ వర్షాల పరిస్థితిని పర్యవేక్షించడానికి మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ప్రారంభించినట్లు తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే సబ్ కలెక్టరేట్ లోని అత్యవసర నెంబర్:08571231181 కు ఫోన్ చేయాలన్నారు.

## వర్షంలోనూ ప్రజాదర్బార్



**రాయచోటి అక్టోబర్ 21 ప్రభాతవార్త**

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం వర్షాన్ని లెక్కచేయకుండా స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు ప్రజలు కార్యకర్తలుతో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు, అర్జీలు మంత్రికి సమర్పించారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓర్పుతో విని, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొంతమంది అధికారులు మరియు నాయకులు మంత్రి గారికి దుశ్యాలువా పుష్పగుచ్ఛములతో ఘనంగా సన్మానించారు. అనంతరం రాయచోటి పరిధిలోనే గ్రామం నక్క వాండ్ల పల్లె ప్రజలకు శాశ్వత త్రాగునీటిపరును రాంప్రసాద్ రెడ్డి నూతన మోటార్ బిగించి గ్రామానికి నీటిని విడుదల చేసి గ్రామ ప్రజల నీటి సమస్యను తీర్చారన్నారు నక్క వాళ్ళ పల్లె ప్రజలు గతంలో ఎన్నో రోజులుగా నీటి సమస్యతో ఇబ్బంది పడే వారిని గమనించి ఆ ఊరి ప్రజలకు నీటి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకిరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు మార్కెట్ కమిటీ చైర్మన్ అనంపల్లి రాంప్రసాద్ రెడ్డి గ్రామ నాయకులు సుబ్బయ్య నాయుడు గ్రామ ప్రజలు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత



రాజంపేటలో కూటమినేతలతో సమావేశమైన ఎంపీ సీఎం రమేష్



సరస్వతి విద్యా మందిర్లో నూతన గదులను ప్రారంభించిన అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్

**రాజంపేట, అక్టోబర్21 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇచ్చి పనిచేస్తోందని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద పెట్టుబడి పెట్టి వైజాగ్లో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న వ్యవహారాన్ని జగన్ అండ్ కో విమర్శలు చేయడం శోచనీయమని ఆయన విమర్శించారు. మంగళవారం సీఎం రమేష్ రాజంపేట పట్టణంలో సరస్వతి విద్యా మందిరంలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రగతి పరుగులు తీస్తోందన్నారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అనుభవంతో, పవన్ కళ్యాణ్ ప్రోత్సాహంతో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతుందన్నారు. గత ఐదేళ్ల వైసిపి హేములో రాష్ట్రంలో ఎంతో యుద్ధం జరిగిందో అందరికీ తెలిసిందే అన్నారు. రాష్ట్రంలో తిరుగుతున్న అభివృద్ధిని చూసి వైసిపి ఓర్వలేకపోతుందన్నారు. వయగ్ల డేటా సెంటర్ ఏర్పాటు చేస్తుంటే ఎన్ని ఉద్యోగాలు వస్తాయని జగన్ అండ్ కో వ్యాఖ్యానించడం దారుణం అన్నారు. డేటా సెంటర్ నిర్మాణం సందర్భంగా ఆ తర్వాత ఉద్యోగాలు, పూర్తయితే కొన్ని వేల ఉద్యోగాలు వస్తాయని స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సరస్వతి విద్యా మందిర అభివృద్ధికి తాను రాజ్యసభ సభ్యునిగా ఉన్నప్పుడు నిధులు మంజూరు చేసానని ఇంకా కావాలంటే అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు రాజంపేటకు వచ్చిన ఎంపీ సీఎం రమేష్ కు తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్‌రాజు శ్రీశైలం ఆలయ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తెలుగుదేశం సీనియర్ నేత కావుటూరి సుబ్రహ్మణ్యం నాయుడు నివాసంలో కూటమినేతలతో ఎంపీ సీఎం రమేష్ సమావేశమయ్యారు. అనంతరం మణి ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్, కాకర్ల రాముడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు, టి. లక్ష్మీనారాయణ, కమ్మ సంఘం జిల్లా అధ్యక్షుడు గొల్లపూటి శివన్నారాయణ చౌదరి, పలువురు టిడిపి, బిజెపి, జనసేన నేతలు పాల్గొన్నారు.

## పోలీసుల సేవలు అజరామరం.. స్ఫూర్తిదాయకం






**కడప, అక్టోబరు 21, ప్రభాతవార్త:**

శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం విధుల్లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది సేవలు వెలకట్టలేనివని జిల్లా 2వ అదనపు న్యాయమూర్తి సత్యకుమారి కొనియాడారు. ప్రజల ధన, మాన ప్రాణాలను రక్షించే క్రమంలో ప్రాణాలు సైతం అర్పించారని, ప్రాణ త్యాగం చేసిన అమరులైన పోలీసులకు నివాళి అర్పించారు. ప్రజల క్షేమం కోసం త్యాగాలు చేసిన వారిని ఎప్పటికీ మరువలేమన్నారు. మంగళవారం నగరంలోని పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన స్మృతి పరేడ్‌కు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌తో పాటు జిల్లా 2వ అదనపు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద వారు పుష్పగుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని 1959, అక్టోబరు 21న లడక్‌లో హాట్ స్ప్రింగ్స్ వద్ద పది మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లను అక్రమంగా భారత దేశ భూబాగంలోకి వచ్చిన చైనా దేశపు దళాలు బలిగొన్నాయని తెలిపారు. అమరులైన వారి ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకకుంటున్నామని వివరించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలో విధి నిర్వహణలో అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా భాగంగా పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా పోలీసు శాఖ చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలకు సంబంధించిన చాయా చిత్రాలతో కూడి ప్రదర్శన ఏర్పాటు చేశారు. పోలీసులు వినియోగించే ఆయుధాల ప్రదర్శన ఓపెన్ హౌస్‌ను జిల్లా 2వ అదనపు న్యాయమూర్తి తిలకించారు. పోలీసు జాగిలాలు రూబీ, డయానా, లూసీ, జిమ్మి, సోనుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) ప్రకాష్‌బాబు, ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సుధాకర్, ఏఆర్‌డీఎస్పీ నాగేశ్వరరావు, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్, ప్రొద్దుటూరు డీఎస్పీ భావన, జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు, డీటీసీడీఎస్‌పీ అబ్దుల్ కరీం, మహిళా పీఎస్‌డీ ఎస్‌పీ బాలస్వామిరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ దారెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆర్‌ఐలు వివరాముడు, శ్రీశైలరెడ్డి, టైటస్, సోమశేఖర్ నాయక్, ఏవో వెంకటరమణ, నగరంలోని సీఐలు, ఎస్సైలు, పోలీసు అధికారఉల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్, అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# పింఛా ప్రాజెక్టు రెండు గేట్ల నుంచి నీటి విడుదల..

### దిగువ ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలి..

**సుండుపల్లె, అక్టోబర్ 21,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పింఛా ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు వంకలు వాగుల ద్వారా ప్రాజెక్టు లోకి భారీగా వరద నీరు రావడంతో రెండు గేట్ల ద్వారా నీటిని విడుదల చేశామని అసిస్టెంట్ ఎగ్జిక్యూట్ ఇంజనీర్ నాగేంద్ర నాయక్ తెలియజేసారు. ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం లోని పింఛా నది, ఎనుపోతుల వంక, తలకోన ఏటితోపాటు సమీపంలోని వంకల ద్వారా వర్షపు నీరు చేరింది. ప్రాజెక్టు లో నీటి సామర్థం మేరకు నీటిని నిల్వ చేస్తూ మిగతా నీటిని రెండు రెండు గేట్ల ద్వారా దిగువ ప్రాంతానికి విడుదల చేశారు. మంగళవారం సాయంత్రానికి ఎగువ ప్రాంతం నుంచి ప్రాజెక్టులోనికి 1819 క్యూసెక్కుల నీరు ఇన్ఫ్లో వస్తుండడంతో 1640 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి విడుదల చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్సై ముత్యాల శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసిన సందర్భంగా నదీ పరివాహక ప్రాంతాలలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అలాగే మండలంలోని ప్రజలు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నదులు, వాగులు దాటకూడదని ముఖ్యంగా ఈతకు వెళ్ళవద్దని మరియు రైతులు తమ పశువులను మేత మేపుకునేందుకు నదులకు ఇరువైపులా తీసుకెళ్లరాదని ఆయన సూచించారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలి

**పులివెందుల అక్టోబర్ 21 ప్రభాత వార్త :**

విద్యార్థులకు మెనూ ప్రకారం నాన్న మీద భోజనాన్ని అందించాలని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణ పరిధిలోని జేఎన్టీయూ కళాశాలలోని మెస్ ను మంగళవారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.విద్యార్థులతో కలిసి భోజనం చేసి మెస్‌లో నాణ్యతను స్వయంగా భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పరిశీలించారు.దాదాపు 700 మంది విద్యార్థులు భోజనం చేసే ఈ మెస్‌లోని ఆహార నాణ్యత, వసతుల నిర్వహణపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు.

### ఆహార నాణ్యతపై ఎమ్మెల్సీకి విద్యార్థుల ఫిర్యాదులు వెల్లువ..

విద్యార్థులతో కలిసి స్వయంగా భోజనం చేసిన ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ముందుగా విద్యార్థులతో మాటా మంతి కలిపారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాలు అందుతున్నాయా, ఆహార పదార్థాల నాణ్యత ఏ విధంగా ఉందనే విషయాలను వారిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా, కొంతమంది విద్యార్థులు ఆహార నాణ్యత విషయంలో మెస్ నిర్వహణపై ఫిర్యాదులు చేశారు.విద్యార్థులు లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను గుర్తించిన ఎమ్మెల్సీ, వారి భోజనాల నాణ్యతను స్వయంగా పరీక్షించేందుకు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.భోజనం చేసిన అనంతరం, ఆహార నాణ్యతలో లోపాలను గుర్తించిన ఆయన, మెస్ ఇన్చార్జి, ప్రిన్సిపల్‌తో మాట్లాడి వెంటనే మెరుగుదలకు చర్యలు చేపట్టాలని తగు సూచనలు చేశారు."విద్యార్థులు మన భవిష్యత్తు. వారు నాణ్యమైన ఆహారం తీసుకోవడం వారి ఆరోగ్యం, చదువుపై ప్రభావం చూపుతుందనీ భోజనాల విషయంలో ఎలాంటి అలసత్వం, నాణ్యత లోపం ఉన్నా సహించేది లేదన్నారు.మెనూను కచ్చితంగా పాటించాలని నాణ్యమైన ముడిసరుకుతో పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం అందించాలనీ లేని యెడల ఉపేక్షించబోము. అని రామగోపాల్ రెడ్డి హెచ్చరించారు. వంట పాత్రలు, పరిశుభ్రత ప్రమాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అంతేకాక,విద్యార్థులు నివసించే హాస్టల్ గదులు, పరిసరాలు, టాయిలెట్లు, డ్రింకింగ్ వాటర్ (శుద్ధి చేసిన నీరు) సదుపాయాలను కూడా పరిశీలించి, ఎప్పటికప్పుడు పూర్తిస్థాయి పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి. విష్ణువర్ధన్ రెడ్డి , వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి కె. శేష మహేశ్వరమ్మ , మెస్ మేనేజర్ జి. మురళి మరియు అన్ని విభాగాల హెచ్.ఓ.డి.లు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.





# డి.ఏ. కి సరికొత్త నిర్వచనం ఇచ్చిన సర్కార్

**లక్కిరెడ్డిపల్లి : అక్టోబర్ 21 ప్రభాత వార్త**

ప్రభుత్వము ఉద్యోగ ఉపాధ్యాయ,కార్మిక,పెన్షనర్స్ కి ఇవ్వవలసిన నాలుగు డి.ఎ లలో ఆర్థిక ఇబ్బందుల రీత్యా ఒక డి.ఎ ను మాత్రమే దీపావళి కానుకగా స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 3.640 శాతం గా ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేశారు. అయితే ఉత్తర్వు సంఖ్య 60, 61 లో డి.ఎ అంటే డెత్ ఆఫ్టర్ లేదా రిటైర్మెంట్ ఆఫ్టర్ అని సరికొత్త నిర్వచనం ఇవ్వడం సరి కాదని, కరువు భత్యం అంటే కాటికి పోయాక వచ్చేది కాదని కాలానుగుణంగా వచ్చేదన్నారు. కాబట్టిఅందరికీ ఆమోదయోగ్యమయ్యేలా దీనిని వెంటనే సవరించాలని లేదంటే పోరు తప్పదని పి ఆర్ టి యు అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు మూడే సూర్యుడు నాయక్ పేర్కొన్నారు. మునపాటి లాగే సి.పి.ఎస్ ఉద్యోగులకు కరువు బత్యం లో 90 శాతం నగదు రూపంలోనూ, పెన్షనర్స్ కి అరియర్స్ రూపంలో విడతల వారీగా సర్వీసులో ఉండంగానే చెల్లించాలని,ఓ. పి. ఎస్ ఉద్యోగులకు తక్షణమే పి.ఎఫ్ ఖాతా లో జమ అయ్యేలా ఉత్తర్వులు మార్చాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవులపల్లి నందు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఉపాధ్యాయుల సమక్షంలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలన్నింటిని వెంటనే విడుదల చేయాలని, సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ నందు పోలీస్ వారికి మాత్రమే కాక అందరికీ అవకాశం ఇవ్వాలని, పిఎఫ్ లోన్స్ వెంటనే మంజూరు చేయాలని, పి.ఆర్.సి కమిటీ నియమించే లోగా 30 శాతం ఐ.ఆర్ ను సంక్రాంతి కానుకగా ప్రకటించి ఉద్యోగుల పక్షపాతిగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైకం గంగిరెడ్డి , ఉపాధ్యాయులు నాగరాజ, కృష్ణంరాజు,రెడ్డయ్య, భాస్కర్ రాణి, నాగరత్న, రామాంజి, రవి, రామ్మోహన్,తిరుమలరెడ్డి తదితరులు పాల్గొని భవిష్యత్తులో ఇలాంటి ఉత్తర్వులు రాకూడదని ఆశాభావం వ్యక్తం చేశారు.


బోజన విరామ సమయంలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

# ఆకేపాటి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**సిద్ధవటం అక్టోబర్ 21 ప్రభాతవార్త**

సిద్ధవటం మండలంమండలంలోని కనుములోపల్లి గ్రామంలోని ఆకేపాటి గెస్ట్ హౌస్‌లో మంగళవారం వైయస్సార్సీపీ కోటి సంతకాల ప్రజా కార్యక్రమం, మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ కోటి సంతకాల కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఒక ఉద్యమంలో పని చేస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి 17 మెడికల్ కళాశాలను కట్టించారన్నారు. వాటిలో 5 కళాశాలలను ఆయన ప్రారంభించారన్నారు. చంద్రబాబు నాయుడు అబద్దాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. ఆయన వాగ్దానాలు సూపర్ సిక్స్ పథకాలను సక్రమంగా అమలు చేయలేదని దుయ్య భయపడ్డారు. పేద విద్యార్థులు సైతం వైద్య విద్యను పొందాలని ఆయన మెడికల్ కాలేజీలను కట్టించారన్నారు. కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులు ఉన్నత విద్య చదవకూడదని ఉద్దేశంతో మెడికల్ కళాశాలను ప్రైవేట్ పరం చేసేందుకు పూనుకుందన్నారు. మండలంలో అన్ని గ్రామాలలో 2, 3 రెండు మూడు రోజుల్లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆయన అన్నారు. వైయస్సార్సీపీ అన్నమయ్య జిల్లా పరిశీలకులు కె. సురేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తున్నా వారు ఇచ్చిన హామీలను ఏ ఒకటి సక్రమంగా నెరవేర్చలేదన్నారు. పార్టీ అధిష్టానం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించిందన్నారు. కావున వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ కుటుంబ సభ్యులు అందరూ మీ గ్రామాల్లో తిరిగి కోటి సంతకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ మండల కన్వీనర్ నీలకంఠా రెడ్డి, జడ్పిటిసి సభ్యుడు ఉపాస శ్రీకాంత్ రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేకుల రాజేశ్వరి రెడ్డి, వైఎస్ఆర్సీపీ అన్నమయ్య జిల్లా ఇంటిలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు నాయబ్ రసూల్, వైఎస్ఆర్సీపీ రైతు విభాగం జిల్లా కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, జ్యోతి వెంకటసుబ్బారెడ్డి, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వలిచాన్, రాజంపేట నియోజకవర్గం రైతు విభాగమ అధ్యక్షుడు కేవీ సుబ్బయ్య, మండల యూత్ కన్వీనర్ కృష్ణ చైతన్య,ఎస్సీ సెల్ కన్వీనర్ పుల్లయ్య, ఎంపీటీసీలు చంద్రశేఖర్ రెడ్డి, శివయ్య, సర్పంచులు, ఈశ్వర్ రెడ్డి మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వివిధ విభాగాల వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు





**బద్వేలు అర్బన్ ,అక్టోబర్21, ప్రభాతవార్త :**

పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో ఆశ్వీయుజ మాసం పురస్కరించుకుని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అభిషేకం, సిందూరం అర్చన, ఆకుపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయదాతలుగా శివ శంకర్ రెడ్డి, సతీమణి సురేఖ, డాక్టర్ సత్య ప్రసాద్, సతీమణి హరిత కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే అభయాంజనేయ స్వామి వారిని పలువురు భక్తులు, భక్తి, శ్రద్దలతో స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయనిర్వాహకులు వివి.రమణ పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## వాడ వాడల ఘనంగా దీపావళి

**రామసముద్రం అక్టోబర్ 21ప్రభాతవార్త**

రామసముద్రం మండల పరిధిలో లోని పలు గ్రామల్లో వేకువ జామునుండి దీపావళి ఆయుధ పూజ సంబరాలు, చిన్నపిల్లలు నుండి పెద్దలు వరకు బాణ సంచాలు కాల్చడంలో నిమగ్నమయ్యారు ఉదయమే తలస్నానం చేసి, కొత్త వస్త్రాలు ధరించి ఆనందోత్సహాలతో దీపావళి పండుగ జరుపుకున్నారు. పండుగ సెలవుల్లో జనం రాకతో పట్టనం, పల్లెసీమ గ్రామాలు కళకళలాడుతున్నాయి. పల్లెల్లో పట్టణం లో ఎటుచూసిన బాణ సంచా వేడుకలు మిన్నంటు తున్నాయి కేద్రంలోని బజారు వీధులోవెలిసిన శ్రీ వాళీశ్వర స్వామి ఆలయం, దిగువపేటనందు గల చంద్రశేఖరస్వామి ఆలయం, చెంబకూరు కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం మూగవాడి పుండరీశ్వరఆలయం బలసముద్రం లో వాళీశ్వర స్వామి దేవాలయాల్లో దీపావళి పండగను ఘనంగా నిర్వహించిన అర్చకులు బాలస్వామి,తిన్నిలిస్వామి,అనిల్ స్వామి లోకనాథంస్వామి ,స్థానికం రాజేష్ స్వామి,శివా స్వామి, శంకర్ స్వామి, శివ పార్వతిలను పుష్పలతో అలంకరణచేసి అభిషేకాలు,కుంకుమా ర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనబాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేసిన అర్చకులు, పలు శివాలాయాల్లో కేదారీశ్వర వ్రతం కథ క్లుప్తంగాభక్తులకు వివరించిన అర్చకులు కథ విన్న భక్తులు పరవశించారు. అలాగే మండల కేంద్రంలోని కనగాని గ్రామానికి చెందిన వైసీపీ స్టేట్ జనరల్ సెక్రటరీ గెవన్న ఫర్టి లైజర్స్,టీడీపీ నాయకులు మాలేనత్తం రూపేష్ రెడ్డి కి చెందిన వాహనాలకు, వ్యవసాయ పనిముట్లుకు అర్చకులు వేద మంత్రాలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రత్యే క పూజలు బంగారు శ్రీనివాస జ్యులరీ రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన షేటు బట్టలు షాపు,బంగారు పలు దుకాణలలో వైభవంగా దసరా, దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



## వర్షాలతో రైతులకు అవస్థలు



**దువ్వూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులో సోమవారం రాత్రి నుండి ఎడతెరిపి లేని వర్షాలతో రైతులు పూర్తి ఇబ్బందుల్లో పడ్డారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షం దువ్వూరు మండలంలో ఒక వరి పైరుకు తప్ప మిగతా అన్ని పంటలను దెబ్బ తీస్తుందని రైతులు వాపోతున్నారు. ఇటీవల వర్షాలు కురిసి కొద్దిరోజులు తెరిపి ఇవ్వడంతో జొన్న, మొక్కజొన్న, మినుము వంటి పంటలను రైతులు సాగు చేశారు. విత్తనం విత్తి వారం కాకముందే వర్షం రావడంతో ఆ మూడు పంటలు ఎందుకు పనికి రాకుండా పోతాయని రైతులు తెలిపారు. మినుము పంట అయితే వచ్చిన మొక్కను వచ్చినట్లే కుళ్ళిపోతున్నట్లు పేర్కొన్నారు. ఇక ఉల్లి రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఒక వైపు కేపీ ఉల్లి పంట ప్రస్తుతం సాగు చేయుచుండగా మొలక వచ్చినట్లే వచ్చి ఈ వర్షం ధాటికి దెబ్బ తింటుంది. అలాగే పెద్ద బళ్లారి రకమైన ఉల్లి దిగుబడి వచ్చే సమయంలో వర్షం రావడం అలాగే ధర లేకపోవడంతో పొలం పైనే కుళ్ళిపోతున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా ఎడతెరిపి లేని వర్షాలతో రైతులు పూర్తిగా నష్టపోతున్నారు.

## అనాథ వృద్ధాశ్రమంలో దీపావళి సంబరాలు

**వేంపల్లె అక్టోబర్ :21:(ప్రభాత వార్త)**



అనాథ వృద్ధాశ్రమం లో దీపావళి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించినట్లు మానవతా మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకుని గండి రోడ్డు నందు గల మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమం లో వృద్ధుల మధ్య దీపావళి సంబరాలు జరుపుకున్నారు. వృద్ధులకు స్వీట్లు , పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధుల చేత కాకరొత్తులు, చిచ్చు బుడ్డీలు వెలిగించి వృద్ధుల జీవితాల్లో వెలుగులు నింపారు. అనంతరం మానవతా మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు మాట్లాడుతూ దీపావళి అంటే కేవలం దీపాలు వెలిగించడం మాత్రమే కాదు, మనసుల్లోనూ వెలుగులు నింపే పండుగ అని డాక్టర్ యోగీశ్వర బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మానవత ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి, డాక్టర్ రంగయ్య , బాలాజీ, సుభాష్, సతీష్ , చలపతి, గురుప్రసాద్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 25లోగా పంట నమోదు చేసుకోండి

**దువ్వూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

మండల పరిధిలో ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసిన వివిధ రకాల పంటలను ఈనెల 25వ తేదీలోగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి తెలిపారు. పంట నమోదు తేదీని 25 వరకు పొడగించారని వరి, మొక్కజొన్న, పసుపు, ఉల్లి, మినుము వంటి పంటలు సాగు చేసిన రైతులు పంట నమోదు చేసుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాలు, ఉద్యానవన సహాయకుల వద్దకు వెళ్లి తమ పేర్లు ఈ క్రాప్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ క్రాప్ లో నమోదు చేసుకుంటే పంటలకు వచ్చే ఏదైనా ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం వాటిల్లితే ప్రభుత్వం అందజేసే నష్టపరిహారం, పంటల బీమా తదితర పథకాలు వస్తాయని అందువల్ల దీనిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి, స్కానింగ్ సెంటర్, ల్యాబ్‌లు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**బద్వేలు అక్టోబర్ 21, ప్రభాతవార్త**

ప్రతి ప్రైవేట్ హాస్పిటల్, మరియు స్కానింగ్ సెంటర్స్, ప్రైవేట్ దయాగ్నొస్టిక్ సెంటర్స్ మరియు ల్యాబ్ తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. డాక్టర్ వి. మల్లేష్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి బద్వేల్ స్థానిక ఎన్జీ హోమ్ బద్వేల్ నందు బద్వేలులో అనుమతులు లేని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని వార్త ప్రచురించినందుకుగాను,కడప జిల్లా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్స్ మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ సమావేశపరిచి అనుమతులు లేని ప్రైవేట్ ఆస్పత్రులను మరియు డయాగ్నోసిస్ సెంటర్స్ ను ల్యాబ్ ను తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి బద్వేల్ డాక్టర్ బి మల్లేష్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య పేర్కొనడమైనది.అటు రిజిస్ట్రే షన్ చేయని యెడల అనుమతులు లేకుండా ప్రైవేట్ హాస్పిటల్ మరియు ల్యాబ్ లు నిర్వహించినట్లయితే తగిన సమయంలో తగిన చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది, ప్రతి ప్రైవేటు హాస్పిటల్ మరియు ల్యాబ్ నందు ఫీజు వివరములు పట్టికను తప్పకుండా డిస్ప్లే చేయవలెనని అదేవిధంగా ఆస్పత్రుల పరిసరాల పరిశుభ్రతను బయోమెడికల్ వేస్టేజ్,పొల్యూషన్ సర్టిఫికెట్ కలిగి ఫైర్ ఎన్ ఓ సిను అందరూ తప్పకుండా పాటించి హాస్పిటల్ హాస్పిటల్లో రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా అదేవిధంగా హాస్పిటలకు ప్రతి ప్రజలకు మంచి వైద్యం అందించి, సంక్రమణ అసంక్రమణ వ్యాధులు, అనవసరంగా సి సెక్షన్ డెలివరీస్ కూడా అరికట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది అన్ని ప్రైవేటు గవర్నమెంట్ స్కానింగ్ సెంటర్ నందు లింగ నిర్ధారణ జరగకుండా చూసుకుని ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం అందరూ ప్రోత్సహించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నది. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్స్ ల్యాబ్ టెక్నీషియన్స్ మరియు డాక్టర్ శరత్చంద్ర పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.వెంగయ్య మరియు త హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, వీరాంజనేయులు శివ గంగరాజు మొ సిబ్బంది పాల్గొనడం అయినది.

## జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు.



**వేంపల్లి:అక్టోబర్ 21:(ప్రభాత వార్త)**

మంగళవారం పులివెందులలో జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆటల పోటీలలో వేంపల్లి స్వామి వివేకానంద పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు . మండల స్థాయిలో గెలుపొంది నియోజకవర్గస్థాయిలో ప్రతిభ కనపరచి వివిధ అంశాలలో కేటగిరీల వారీగా జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఖోఖో క్రీడ నందు సీనియర్స్ విభాగంలో ఎం. దేవేంద్ర రెడ్డి జి. ఫైరోజ్ బి. జయప్రసాద రెడ్డి పి . మహేష్ రెడ్డి కే గౌతంరెడ్డి పి. లోహిత్ కుమార్ రెడ్డి ఎంపికయ్యారు. జూనియర్స్ విభాగంలో ఎం. ప్రశాంత్ కుమార్ రెడ్డి ఎం. విష్ణువర్ధన్ రెడ్డి డి . జి. పవన్ కొండారెడ్డి కే . భరణి కుమార్ రెడ్డి మరియు వై .జగదీష్ లు ఎంపికయ్యారు. యోగా విభాగంలో ఎం. ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎంపికయ్యారు .కబడ్డి సీనియర్స్ జట్టుకు కే. జగదీశ్వర్ రెడ్డి జూనియర్స్ జట్టుకు పి. గోవర్ధన్ రెడ్డి ఎంపికయ్యారు. ఇక ఛెస్ విభాగం నుండి ఎస్. రుద్ర మూర్తి రెడ్డి ఎంపికయ్యారు. నేడు జరిగిన బాలుర విభాగంలో 15 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల పి. ఈ .టి . పద్మజను అభినందిస్తూ పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## పద్మజను అభినందనలు తెలిపిన జడ్పీటీసీ

**రామసముద్రం అక్టోబర్ 21 ప్రభాతవార్త**

రామసముద్రం మండలం లోని దిన్నిపల్లె సమీపంలో ఉన్న ఆదర్శ పాఠశాల ఇంటర్ మీడియట్ చదువుతున్న ఆర్ నడింపల్లె గ్రామానికి చెందిన గుండ్ల రమేష్ కుమార్తె పద్మజ రాష్ట్ర స్థాయి అండర్ 17 ఎంపికయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మండల జడ్పీటీసీ సి హెచ్ రామచంద్రారెడ్డి ఎంపికైన ఆ విద్యార్థి ఇంటికి వెళ్లి అభినందనలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామచంద్రా రెడ్డి, గుండ్ల రమేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకు ఎరువులు రైతులకు అమ్మాలి

**మైదుకూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**



మైదుకూరు వ్యవసాయ సంచాలకులు యం. క్రిష్ణమూర్తి మరియు స్థానిక వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి కలిసి కడప జిల్లా, మైదుకూరు మండలంలో గల ఎరువుల దుకాణములను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ తనిఖీల్లో భాగంగా ఫర్టిలైజర్స్ షాపుల నందు ఎరువులకి సంబంధించిన రికార్డులను స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్,సేల్ బిల్స్ ను మరియు స్టాక్ నిలువలను పరిశీలించడమైనది. యూరియా స్టాక్ నిల్వలను పరిశీలించడం జరిగింది ఈ తనిఖీల్లో భాగంగా ఏడిఏ క్రిష్ణమూర్తి మాట్లాడుతూ ఎరువుల డీలర్లకు కింది సూచనలు చేయడం జరిగింది. యూరియా ఎల్లప్పుడూ ప్రభుత్వం నిర్ణయించిన ధరకు(ఎమ్.ఆర్.పి) మాత్రమే విక్రయించవలనని తెలియజేయడం జరిగింది,యూరియా అమ్మకాలను ఇతర ఎరువులు లేదా ఇన్‌పుట్‌లతో లింక్ చేయరాదు,ప్రతి రైతుకు ఎరువులు అమ్మిన వెంటనే రసీదు ఇవ్వడం తప్పనిసరి,స్టాక్‌లు, కొనుగోలు మరియు అమ్మకాల రిజిస్టర్లు, రైతులకు ఇచ్చిన రసీదులు ఎల్లప్పుడూ నవీకరించబడి తనిఖీకి అందుబాటులో ఉంచబడవలెనుఈ పి ఓ ఎస్ యంత్రంలో ఉన్న స్టాక్ స్థితి భౌతిక స్టాక్ (గ్రౌండ్ బాలెన్స్) కు కచ్చితంగా సరిపోవలెను,యూరియా మరియు ఇతర ఎరువుల అమ్మకాలలో బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలకు విక్రయం, లేదా ఏవైనా అక్రమాలు జరిగితే ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ (ఎఫ్ సి ఓ1985) ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అలాగే జిల్లాలో తగినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎవరు యూరియా విషయంలో ఆందోళన చెందవద్దని తెలియజేశారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృతి

### 7 మందికి గాయాలు

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 21 ప్రభాతవార్త :**

వేర్వేరు రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, 7 మంది గాయపడిన సంఘటన మంగళవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. కురబలకోట మండలం అంగళ్లు పంచాయితీ చింతయ్యగారికోటకు చెందిన రవి కుమారుడు తేజ (21), జగదీష్ (20)లు ద్విచక్రవాహనంలో మదనపల్లె పట్టణ శివారులోని అమ్మవారి ఆలయంకు బయలుదేరారు. మదనపల్లె మండలం వేంపల్లి పంచాయితీకి చెందిన సంతోష్ (22), ప్రేమ్ (22)లు నిమ్మనపల్లె రోడ్డులో నుంచి ఇంటికి వెళ్లుతుండగా, రెండు ద్విచక్రవాహనాలు పట్టణ శివారులో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో తేజ అక్కడికక్కడే మృతి చెందగా, మిగిలిన ముగ్గురు గాయపడ్డారు. గాయపడిన వారిని జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. విషయం తెలుసుకున్న తాలుకా పోలీసులు ప్రమాద సంఘటనకు చేరుకుని పరిశీలించారు. తేజ మృతదేహంను శవపరీక్షల నిమిత్తం మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే సత్యసాయి జిల్లా గాలివీడు మండలంకు చెందిన ప్యారంపల్లెకు చెందిన స్టాప్‌వేర్ ఇంజనీరు జగదీష్ (30), అతని స్నేహితుడు సాయి చరణ్ (26), గాలివీడుకు చెందిన పుల్లారెడ్డి (31), స్రవంతి (30)లు ప్రైవేటు కారులో బెంగళూరు వెళ్లుతుండగా, మార్గమధ్యంలోని పెద్దమండ్యం మండలం కలిచెర్ల వద్ద ఎదురుగా వస్తున్న ఆర్టీసి బస్సు ఢీకొంది. ఈప్రమాదంలో కారులో వున్న నలుగురు గాయపడ్డారు. గాయపడిన వీరిని 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరి పరిస్థితి విషమంగా వుండటంతో మెరుగైన వైద్యం కోసం రెఫర్ చేశారు. పెద్దమండ్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పుర మిత్ర యాప్ ద్వారా 150 పౌర సేవలు పొందండి

**మైదుకూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ ప్రజలు "పుర మిత్ర" యాప్ ద్వారా 150 పౌర సేవలు, రెవెన్యూ, ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్,అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ ఇలా 150 రకాల పౌరసేవలు "పుర మిత్ర" యాప్ ద్వారా పొందడానికి ప్రతి ఒక్కరూ యాప్ డౌన్లోడ్ చేసుకొని సేవలు పొందవచ్చు, అంతేకాకుండా పన్ను చెల్లింపులు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, వివాహ ధ్రువీకరణ పత్రాలు ఇలా అన్ని చెల్లింపులు ఇందులోనే చేసుకునే అవకాశం ఉంది. ఈ యాప్ ద్వారా రాష్ట్రంలో ఏ మున్సిపాల్టీలోనైనా కంటికి కనిపించిన సమస్యను పరిష్కారం చేసుకోవచ్చు. కావాల్సిన సేవలను పొందవచ్చు. మనం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు చేసేటప్పుడు ఆయా పట్టణాల్లో ఉన్న సమస్యను కూడా యాప్ ద్వారా ఫిర్యాదు చేసే సౌలభ్యం ఉంది.ఆ సమస్య పరిష్కారానికి సంబంధించి మనకు తెలియజేస్తారు. సంబంధిత అధికారి గడువు లోగా సమస్య పరిష్కరించాలి. పరిష్కారం అయిన ఫోటోను యాప్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది.ఇందుకు యాప్లో సమస్య పురోగతి తెలుసుకునేందుకు వీలు కల్పించారు. అధికారి సందించకపోతే, పై స్థాయి అధికారికి వెళ్లి, చివరికి బియాండ్ ఎస్ఎల్లోకి వెళ్లి ఆ అధికారిని బాధ్యుడిగా చేస్తుంది. ఈ సేవలు పొందడానికి ప్రతి ఒక్కరు యాప్ డౌన్లోడ్ చేసుకొని స్థానిక మున్సిపాలిటీలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా పరిష్కారం కూడా పొందవచ్చు పరిష్కారం కాకపోయినా అదే సమస్యను పై అధికారుల దృష్టికి తెలియజేయవచ్చు వెంటనే యాప్ డౌన్లోడ్ చేసుకొని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి.

## ఇంటి స్థలాల కోసం వినతి

**రాజుపాళెం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గోపల్లె గ్రామానికి చెందిన పేదలు ఇంటి స్థలంను కేటాయించాలని మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయంనకు వచ్చి ఇంచార్జి తాసిల్దార్ మనోహర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, వెల్లాల దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ జిఎల్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**బద్వేలు, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

డిసెంబర్ 6, 7 తేదీల్లో కడపలో జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబయ్య అన్నారు. కడపలో 9వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఎం ఎల్ జిల్లా కార్యదర్శి బి.ఓబయ్య జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్ర శేఖర్ పిలుపునిచ్చారు. స్థానిక భగత్ సింగ్ నగర్ పార్టీ కార్యాలయం నందు ఆ పార్టీ శ్రేణులతో కలిసి రాష్ట్ర మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో అభివృద్ధి సంపద సృష్టి సంక్షేమం తెస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం డబల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని హామీలు ఇచ్చిన చంద్రబాబు ప్రస్తుతం సంపదను కార్పొరేట్ సంస్థలకు ఇచ్చే కార్యక్రమంలో ఉన్నారని ప్రజా సంపద అయిన లాభాలలో నడుస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పజెప్పడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని వారన్నారు. వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ కు విభజన హామీల ప్రకారం ప్రత్యేక హోదా ఇవ్వాలని రాయలసీమ ఉత్తరాంధ్ర నుండి వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు . భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య, అనిల్, ఏరియా కమిటీ సభ్యులు బాబు, రామరాజ్, మహబూబ్బాషా,జయరామ్ రాజు, చంద్ర పాల్, నారాయణ, విజయరావ్, పండు, సాంసోన్, నరసింహులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణుల సమస్యలపై దృష్టి పెట్టండి

**వేంపల్లి:21:(ప్రభాత వార్త)**

రాష్ట్రంలో బ్రాహ్మణులు అనేక సమస్య లు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి కార్పొరేషన్ ఛైర్మన్ తగు చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీ ప్రసాదరావురాష్ట్ర ప్రచారకమిటీ అధ్యక్షులు సూగురు రఘునాథరావు లు ఒక ప్రకటన లో కోరారు. కార్పొరేషన్ ఏర్పాటుతో బ్రాహ్మణ జాతికి మేలు జరుగుతుందని 2015లో బ్రాహ్మణులు సంతోష పడ్డారని అయితే ఆ సంతోషం 2019లో ఆవిరి అయిపోయిందని తిరిగి ఇప్పుడు ఆశలు ఏర్పడ్డాయని వాటికీ పరిష్కారం చూపవలసిన బాధ్యత ఛైర్మన్ దే నని పేర్కొన్నారు. గరుడ పథకం 2024 జూన్ నుండి ఇస్తామని ఛైర్మన్ చెప్పారని అయితే గత రెండు సంవత్సరాలగా వెబ్సైట్ పని చేయలేదని తక్షణమే ఆన్లైన్ సర్వీస్ ప్రారంభించి దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించాలని కోరారు. అంతే గాక క్రెడిట్ సొసైటీ లో పథకాల మంజూరు సరళతరం చేయాలనీ సభ్యత్వం నమోదు పెంచడానికి చర్యలు ప్రారంభించాలని అందుకు విస్తృతం గా బ్రాహ్మణులతో సమావేశం నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలస్యం వలన బ్రాహ్మణులు వేరొక విధంగా ఆలోచిస్తారని దీనివల్ల పార్టీ కి నష్టం జరుగుతుంది అని అందుకు ఛైర్మన్ బాధ్యులు అవుతారని అన్నారు.

## పోలీస్ అమరవీరులకు నివాళి

**దువ్వూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**



పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో అమరులైన పోలీసులకు ఘనంగా నివాళులు అర్పించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరులకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై జితేందర్ రెడ్డి, ఏఎస్ఐలు నాగభూషణం, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లా, సంబేపల్లె మండలం గురిగెంజకుంట గ్రామం, దిన్నెపల్లె రోడ్డు మీద వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానమును దేవాదాయ చట్టము 30/87 ప్రకారము రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరాలు ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువడిన 10 రోజుల అన్నమయ్య జిల్లా దేవాదాయశాఖ అధికారి గారికి లిఖితపూర్వకంగా తెలియజేయగలరని ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్ సార్ ఒక ప్రకటనలో తెలియజేయడమైనది.

ఇట్లు : ఆలయ అర్చకులు
యం.నల్లయ్య

## మదనపల్లె పురపాలక సంఘము

**నోటిఫికేషన్**

**(Under Rule 169(1) Sub rule 3 Sub clause of GO.Ms.No.04 MA&UD, Dated: 09.1.2025)**

మదనపల్లె పట్టణ ప్రజలకు తెలియజేయడమేమనగా ఈ క్రింద కనపరచిన వివరముల మేరకు మదనపల్లె పట్టణము లోని బి.కె.పల్లి రెవెన్యూ గ్రామము నందు సర్వేనెం. 488 లో A.C-0.26 నందు సిమెంటు రోడ్డు వేసి వున్నందున,సదరు స్థలము కోల్పోతున్నందున పరిహారముగా TDR బాండ్లు జారీ చేయుటకు కమీషనరు, మదనపల్లె పురపాలక సంఘము వారికి అంగీకారము తెలుపుతూ స్థల యజమానులు లేఖలు సమర్పించియున్నారు.

| S.No. | Name of the Owner | Sy.No.& Revenue Village | Door. No. | Extent affected in Road Widening in Sq.mts. |
|---|---|---|---|---|
| 1 | Smt.G.Usha Devi, W/o Late G.Venkata Subba Reddy | Sy.No.488 | Vacant Land | A.C- 0.26 |

కావున పైన పేర్కొన్న స్థల యజమాన్యం/హక్కులను అంశమునకు సంబంధించి మదనపల్లె పట్టణ ప్రజలకు ఏమైనా అభ్యంతరములు ఉన్నచో ఈ కార్యాలయమునకు 7(ఏడు) రోజుల లోపు కార్యాలయ పనివేళలలో స్వయముగా వచ్చి సంబంధిత అధికాలకు తెలియజేయాలని కోరడమైనది. ఎటువంటి అభ్యంతరములు రాని ఎడల పై వాటిపై ఎటువంటి అభ్యంతరము లేదని భావించి సదరు యజమానులకు మదనపల్లె పురపాలక సంఘము ద్వార TDR బాండ్లు జారీ చేయబడునని తెలియజేయడమైనది.

(commissioner.mpl222@gmail.com)

చిరునామా: మదనపల్లె పురపాలక సంఘము.

//సం// కె. ప్రమీల
కమీషనరు
మదనపల్లె పురపాలక సంఘము

## యాసిడ్ దాడిలో గాయపడ్డ మహిళ మృతి

మదనపల్లి క్రైమ్ అక్టోబర్ 21 ప్రభాతవార్త.



మదనపల్లెలో యాసిడ్ దాడికి గాయపడ్డ మహిళ మంగళవారం మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణం శేషప్ప తోటలో శశికళ (50) 20 ఏళ్లగా నివాసం ఉంది. ఈమె భర్త కెవి రమణ మిలటరీ నుంచి పదవి విరమణ చెందిన అనంతరం చెన్నైలోని ఓ ప్రైవేట్ కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. వీరు కొంత కాలంగా విడివిడిగా జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో కేవీ రమణ ఈ నెల 6వ తేదీ మదనపల్లికి వచ్చి భార్య నోటిల్లో యాసిడ్ పోసి హత్యకు కు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా మంగళవారం మృతి చెందింది. హత్యాయత్నంగా కేసు నమోదు చేసి కె.వి.రమణను రిమాండ్ పంపించిన పోలీసులు, ఆమె మృతి చెందడంతో హత్యాయత్నం కేసును హత్య కేసుగా మార్పు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## వరి పొలాలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

చిన్నమండం అక్టోబర్ 21 ప్రభాతవార్త:



మండలంలోని చిన్నమండం చిన్న నర్సుపల్లి, బోరెడ్డిపల్లి గ్రామంలో వరి పొలాలను జిల్లా వనరుల కేంద్రం అధికారులు, వ్యవసాయ అధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించి వరి పంటలో ముఖ్యంగా ఆకుచుట్టు పురుగు, సుడిదోమ ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గమనించారన్నారు. ఈ తెగులును తగ్గించుటకు రైతులు సస్యరక్షణ చర్యలను పాటించాలన్నారు. ముఖ్యంగా కాలిబాటలు వరి పొలాలలో తీయాలని సూచించారు. దీని ద్వారా గాలి, వెలుతురు బాగా తగిలి దోమ ఉధృతి తగ్గుతుందన్నారు. మరియు యూరియాను అధిక మోతాదులో వాడకూడదని, సూచించన మేరకు పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి రామకృష్ణరాజు, మండల వ్యవసాయ అధికారి గీత, ఆర్ఎస్కె సిబ్బంది పుష్ప, MPEO, రైతులు పాల్గొన్నారు.

## పించ దిగువప్రాంత ప్రజలు అప్రమతంగా ఉండండి

సుండుపల్లె,అక్టోబర్ 21, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఎగువన ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా పింఛ ప్రాజెక్ట్ లోకి నీరు అధికంగా చేరడంతో రెండు గేట్లు ద్వారా నీరు దిగువకు విడుదల చేశారని ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తెలియజేసారు. దిగువ ప్రాంతంలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే చెయ్యేరు నది పరివాహక ప్రాంతంలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నదులు, వాగులు దాటకూడదని ముఖ్యంగా ఈతకు వెళ్లవద్దని, రైతులు తమ పశువులను మేతకు నది ఇరువైపుల తీసుకెళ్లరాదని ఆయన సూచించారు.

## మాజీమంత్రిని కలిసిన అమర్నాథ్

తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి బలోపేతంపై చర్చ

మదనపల్లెక్రైమ్, అక్టోబర్ 21 ప్రభాతవార్త.



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి నేత కే. అమరనాథ్ కలిశారు. బెంగళూరుకు విచ్చేసిన ప్రత్తిపాటి పుల్లారావును దేవనపల్లి ఎయిర్పోర్టులో అమర్నాథ్, జనసేన నాయకులు రాయల్ గనిలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమర్నాథ్ తో తంబళ్లపల్లి నియోజకవర్గ రాజకీయాల పైన పుల్లారావు చర్చించారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం పైన మాట్లాడుకున్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులకు నామినేటెడ్ పదవులు నియమించడం జరుగుతుందని మాజీ మంత్రి, అమర్నాథకు తెలియజేశారు.

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రాజంపేట, అక్టోబర్21 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్ప పీడనంతో ఎడతెరిపి లేకుండా వర్షం పడుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజంపేట తాసిల్దార్ పీర్ మున్ని ఒక ప్రకటనలో కోరారు. ముఖ్యంగా చెయ్యేరు నది, ఇతర వాగులు వంకలు దాటేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. భారీ వర్ష హెచ్చరికలు వినిపిస్తున్నాయని, ప్రజలు జాగ్రత్తగా గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

## కారు ఆర్టీసీ బస్సు ఢీ

నలుగురికి తీవ్ర గాయాలు

పెద్దమండెం అక్టోబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని బండ మీదివలె పంచాయతీ కొట్టేవాండ్లపల్లి క్రాస్ వద్ద మంగళవారం ఆర్టీసీ బస్సు కారు ఢీకొన్న ప్రమాదంలో నలుగురికి గాయాలు అయ్యాయి. పోలీసుల కథనం మేరకు గాలివీడుకు చెందిన జగదీష్ బెంగళూరులో సాఫ్ట్వేర్గా విధులు నిర్వహిస్తున్నాడు. పండగా నిమిత్తం గాలివీడుకు వచ్చి అతని స్నేహితులతో బెంగుళూరుకు వెళుతుండగా కొట్టేవాళ్లపల్లి సమీపంలో ముందు వెళ్తున్న ఆటోను ఓవర్టేక చేస్తూ ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టారు. కారులో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన చేరుకుని 108లో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఎస్ఐ వెంకటేష్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మల్లయ్య కొండకు పోటెత్తిన భక్తులు

తంబళ్లపల్లె అక్టోబర్ 21 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్య కొండకు సోమవారం దీపావళి పండుగ సందర్భంగా వేలాదిగా భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 6 గంటల నుండి తంబళ్లపల్లె నియోజకవర్గంతో పాటు మదనపల్లె, అన్నమయ్య జిల్లా సరిహద్దు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు మల్లయ్య కొండ మహా శివుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఈవో మునిరాజా, రికార్డు అసిస్టెంట్ కొండ కిట్ట ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించారు. భక్తులకు క్యూలైన్ సౌకర్యం, అన్నదానం ఏర్పాటు చేశారు. మదనపల్లి వన్ డిపో ఆర్టీసీ మేనేజర్ కొండపైకి ఆర్టీసీ సర్వీసులు నడపగా వందలాదిగా ప్రైవేటు వాహనాలు, ద్విచక్ర వాహనాలతో స్వామివారిని దర్శించుకున్నారు.

## నేటి నుంచి బిల్డింగ్ సొసైటి ఎన్నికలకు నామినేషన్లు

మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

పట్టణంలోని మదనపల్లె సహకార గృహనిర్మాణ సంఘం లిమిటెడ్కు నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకునేందుకు నోటిఫికేషన్ను ఈనెల 18న విదుదల చేసినట్లు ఎన్నికల అధికారి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాజశేఖర్రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. నేడు బుధవారం 22న నామినేషన్ల స్వీకరణ, 23న నామినేషన్ల పరిశీలన, 24 నామినేషన్ల ఉపసంహరణ, అదే రోజు తుదిజాబితా, 29న పోలింగ్ ఉంటుందన్నారు. ఈనెల 30న అధ్యక్షులు, కార్యవర్గసభ్యుల ఎన్నిక ఉంటుందని తెలిపారు.

## ద్వంద వైఖరి తగదు

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు అక్టోబర్ 21 ప్రభాతవార్త



ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపి అరకడుతానన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో ద్వంద్వ వైఖరి తగదని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. మంగళవారం తన నివాసంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యకలాపాలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. గత వైసిపి పాలనలో తన ప్రమేయం లేకుండా జరిగిన సాంఘిక కార్యకలాపాలను తనపై రుద్ది కూటమిపాలన వస్తే అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతానని ప్రజలకు నమ్మబలికి ఓట్లు వేయించుకున్న ఎమ్మెల్యే ఇప్పుడు జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై సమాధానం చెప్పాలన్నారు. గతంలో కంటే ప్రొద్దుటూరులో నూతన పోకడలతో అసాంఘిక కార్యకలాపాలు మితిమీరిపోయిన వాటిని అరికట్టడంలో ఎమ్మెల్యే వరద దొంగ వైఖరిని ఆయన విమర్శించారు. ఇటీవల టిడిపి నాయకుల అండతో గోవాలో క్యాషినో ఆడించేందుకు ప్రొద్దుటూరు యువకులను తరలించేందుకు విమాన టికెట్లు కూడా బుక్ చేశారంటే అసాంఘిక కార్యకలాపాల తీవ్రత ఏ మేరకు ప్రభావం చూపుతో అర్థమవుతుందన్నారు. స్థానికంగా అసాంఘిక కార్యకలాపాలను నిర్వహించే టిడిపి నాయకులను ఎమ్మెల్యే తనయుడు నంద్యాల కొండారెడ్డి ప్రోత్సహిస్తూ పోలీసు చర్యలపై అడ్డుకట్ట వేయడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు కౌన్సిలర్ లు వరికూటి ఓబుల రెడ్డి నాగేంద్రారెడ్డి మన్నే సత్యం వై జయంతి వైసిపి పట్టణ అధ్యక్షులు భూమి రెడ్డి వంశీధర్ రెడ్డి గజ్జల కళావతి మండల వైసిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు నల్లదేసి జంగమయ్య యాదవ్ వైసీపీ ఎస్టీ సెల్ నాయకులు వనం చిన్న గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిల ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం

రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు

మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :



సదస్సులో సన్మానిస్తున్న దృశ్యం

బిసి ఐక్యతతో ఉంటే సమస్యలు పరిష్కరించుకోవచ్చునని కురబసంఘం రాష్ట్ర అధ్యక్షులు, బిజెపి నేత జబ్బల శ్రీనివాసులు తెలిపారు. విజయవాడలోని తాడేపల్లి సిఎస్ఆర్ కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన బిసి జాతీయ సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈసదస్సుకు గోవా డిప్యూటిసిఎం, రాష్ట్ర రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్రావు, పాక సత్యనారాయణలు హాజరయ్యారు. ఈ సదస్సులో జబ్బల శ్రీనివాసులు మాట్లాడుతూ బీసి సంఘాలు అందరూ ఐక్యతతో ఉంటే రాజకీయంగా రాణించవచ్చు అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు చెందిన బిసి నాయకులు ఈ సదస్సుకు హాజరు కావడం సంతోషకరమన్నారు. తాను 30ఏళ్ళుగా రాజకీయంలో ఉంటూ ఇటీవల రాజ్యసభ సభ్యులు క్రిష్ణయ్యతో కలసి బిజెపిలో చేరడం జరిగిందన్నారు. రాష్ట్ర రాజధానిలో పెద్దఎత్తున బిసి జాతీయ సదస్సు నిర్వహించడం పట్ల అందరికి ఆయన అభినందనలు తెలిపారు. బిజెపిలోకి బిసిలను పెద్దఎత్తున తీసుకెళ్ళడంలో తాను ప్రత్యేకంగా కృషి చేయడం జరిగిందన్నారు.

## కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్దరించాలి

ఏఐటియుసి నాయకులు ధర్నా

మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని మంగళవారం టమోటా మార్కెట్యార్డు వద్ద ఏఐటియుసి నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సలీంబాషా మాట్లాడుతూ సంక్షేమ బోర్డు పునరుద్దరించాలని కోరుతూ ఈనెల 28న ఏఐటియుసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. కరపత్రాలను విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదన్నర అవుతున్న భవన కార్మికులను పట్టించుకోలేదన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, పోడాల రమణ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొంటారన్నారు. సంక్షేమ బోర్డులో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత నిధులు రూ.కోటి జమ చేస్తానని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. సంక్షేమ బోర్డు నిధులను తక్షణమే బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40వేల క్లైమ్లు పెండింగ్లో ఉన్నాయని వీటికి నిధులు విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్రెడ్డి, మురళి, వెంకటరమణ, చిన్నప్ప, బాబు, శంకరా, ఆంజినేయులు పాల్గొన్నారు.

## 23న అండర్-14, 17 స్కూల్‌గేమ్స్ ఎన్నిక

మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

ఉమ్మడి చిత్తూరుజిల్లా అండర్-14, 17 స్కూల్‌గేమ్స్ ఎన్నిక ఈనెల 23 నుంచి జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి కె.సుబ్రమణ్యం, పాఠశాల క్రీడ సమాఖ్య కార్యదర్శులు నాగరాజు, ఝాన్సీరాణిలు ఓ ప్రకటనలో తెలిపారు. 23న బిటి కళాశాల మైదానం నందు బాలబాలికల హ్యాండ్‌బాల్ ఎన్నిక జరుగుతుందన్నారు. వివరాలకు దిలీప్‌కుమార్ 9703282672 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. అదే విధంగా 24న అండర్-17 నెట్‌బాల్ కొత్త మంచూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరుగుతుందన్నారు. వివరాలకు రెడ్డి వరప్రసాద్ సెల్‌నెంబర్ 9494366172ను సంప్రదించాలన్నారు. 25న మదనపల్లె డివిజన్ అండర్-14 బాలుర క్రికెట్ ఎంపిక పోటీలు పీలేరు ఇన్స్యూట్‌ఆఫ్ క్రికెట్ కోచింగ్ సెంటర్ నందు జరుగుతుందన్నారు. వివరాలకు ఎం.నాగరాజు, చంద్రమౌళి 9441407140లను సంప్రదించాలన్నారు.

## అమర వీరుల సంస్మరణ దినోత్సవం

రామసముద్రం, అక్టోబర్ 21 ప్రభాతవార్త :



అమరవీరులకు నివాళులర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం సిఐ సత్యనారాయణ, ఎస్ఐ డి.రమేష్‌బాబుల ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా వీరజవాన్లకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ హిమచలపతి మాట్లాడుతూ దేశశాంతి భద్రతల కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీసుల అమరవీరులను స్మరించుకుంటూ త్యాగం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐతో పాటు కిరణ్‌యాదవ్, మహమ్మద్‌బాషా, సురేంద్రయాదవ్, లత పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డును పరిశీలించిన ఎంపీడీవో

నిమ్మనపల్లి అక్టోబర్ 21 ప్రభాతవార్త



గ్రామపంచాయతీకి సంబంధించిన ఉప్పరపల్లి నుండి రోడ్డు వరకు మంజూరైన రోడ్డును పరిశీలించి నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డిప్యూటీ ఎంపీడీఓ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగరాజు పాల్గొన్నారు.

## అమర వీరుల సంస్కరణ దినోత్సవం

నిమ్మనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం సిఐ సత్యనారాయణ, ఎస్ఐ తిప్పే స్వామిల ఆధ్వర్యంలో అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా వీరజవాన్లకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దేశశాంతి భద్రతల కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసుల అమరవీరులను స్మరించుకుంటూ త్యాగం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ నూతన కార్యదర్శిగా ఈశ్వరయ్య

తొండూరు అక్టోబర్ 21 ప్రభాతవార్త:



సిపిఐ నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన గుజ్జుల ఈశ్వరయ్య కడప జిల్లా తొండూరు మండలం భద్రం పల్లె గ్రామంలో బాలమ్మ ఓబన్న అనే దంపతులకు జన్మించారని ప్రాథమిక విద్య ప్రొద్దుటూరు అన్నమ్మ హాస్టల్లో అభ్యసించారని, ఇంటర్ కడప రామకృష్ణ కాలేజీ, డిగ్రీ కడప ఆర్ట్స్ కాలేజీ, పీజీ ఎస్వి యూనివర్సిటీ తిరుపతి, కడప బసవ తారక లా కళాశాలలో లా పూర్తి చేశారన్నారు. ప్రాథమిక విద్య చదువుతుండగానే విద్యార్థి ఉద్యమానికి ఆకర్షితుడై ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాను, రాష్ట్ర అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా, జాతీయ కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జాతీయ ఉపాధ్యక్షునిగా విచారణ సమస్యలపై, నిరుద్యోగ సమస్యపై సమస్యల పోరాటాలు నిర్వహించాలన్నారు. మంగళవారం దాసరి భవన్ లో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యదర్శులు రామకృష్ణ పాండా, కే రామకృష్ణ నేతృతంలో జరిగిన సిపిఐ రాష్ట్ర సమితి సమావేశంలో ఈశ్వరయ్యను సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు తెలియజేశారు.

## రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

గాలివీడు, అక్టోబర్ 21(ప్రభాతవార్త):

మండలంలో శనివారం మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో జరగబోయే రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని రాష్ట్ర లీగల్ సెల్ కోఆర్డినేటర్ జల్లా సుదర్శన్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ ఎం.యదుభూషణ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్ కుటుంబసభ్యులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. షెడ్యూల్ శనివారం ఉదయం 9 గంటలకు బోరెడ్డిగారిపల్లె, పూలికుంట, 11 గంటలకు కొర్లకుంట, పందికుంట, తలముడిపి, 12 గంటలకు నూలివీడు సీసీ పల్లె, 2 గంటలకు గుండ్లచెరువు, గరుగుపల్లి, 4 గంటలకు పేరంపల్లి, గోపనపల్లి గ్రామాల్లో రచ్చబండ జరుగుతుందని వారు తెలియజేశారు.

## పేదలకు వరం లాంటిది సిఎం సహాయ నిది

సుండుపల్లె, అక్టోబర్ 21,ప్రభాతవార్త :



మండలపరిధిలోని పెద్ద గొల్లపల్లెకు చెందిన సోమినేని తిమ్మయ్య అనారోగ్యానికి గురైన విషయం బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిచెర్ల శంకరయ్య, సుండుపల్లె మండల అధ్యక్షులు రమణ గౌడ్ తెలియజేయగా జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పేదలకు వరమైనటువంటి సీఎం రిలీఫ్ ఫండ్ చేయించి పార్టీ తరపున ఆదుకోవాలని కోరడం జరిగింది.పేదల కోసం స్థాపించిన ప్రత్యేక అవకాశాన్ని ఖచ్చితంగా అమలు అయ్యే విధంగా కృషి చేస్తామని తెలియజేసి ఇచ్చిన మాట ప్రకారం జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ రాష్ట్ర ప్రధాన పార్టీ నాగోతు రమేష్ నాయుడు పార్టీ ఆఫీస్ నందు బుట్టిమాని తిమ్మయ్య గారికి 1 లక్ష 03 వేల రూపాయలు చెక్ అందజేశారు. చెక్ తీసుకొన్న అనంతరం బుట్టిమాని తిమ్మయ్య కుమారుడు సురేష్, రెడ్డిచెర్ల వెంకటరమణ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు కృష్ణ యాదవ్, నరేంద్ర, ఉపాధ్యక్షురాలు సునీత, నారాయణ వర్మ,ప్రభావతమ్మ, మండల అధ్యక్షులు రమణ గౌడ్,బాలాజీ పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి

కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



బేడ బుడగ జంగం కులాల వారికి ఎస్సీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పస్తం అంజి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కడప బేడా బుడగజంగం జిల్లా కార్యాలయంలో విలేకరులతో పస్తం అంజి మాట్లాడుతూ 2018లో ఉండవలిలో బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మహాసభ జరిగిన మహాసభలో ఆనాడు మీరు ఇచ్చిన వాగ్దానం మేరకు జేసీ శర్మ కమిషన్ వేశారని గుర్తు చేశారు. కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి బెడగ బుడగ జంగం వారికి ఎస్సి సర్టిపికెట్స్ ఇవవచ్చుఅని నివేదిక మీకు సమర్పించారన్నారు. మీ క్యాబినెట్ తీర్మానం మేరకు కేంద్రానికి పంపించారన్నారు. జగన్ ప్రభుత్వంలో కూడా జేసీశర్మ కమిషన్ నివేదిక ఇచ్చారని చెప్పారు. ఎస్సీ సర్టిఫికెట్లు లేక బుడగ జంగం వర్గాల పిల్లలు చదువులకు దూరం అవుతున్నారని, అలాగే సంక్షేమ ఫలాలు అందడం లేదని బాధను వ్యక్తం చేశారు. కనుక బేడ బుడగ జంగం వర్గాల వారికి ఎస్సీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని చంద్రబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కె.లక్ష్మయ్య, పి.ఆంజనేయులు, సి. వెంకటయ్య పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు వైద్యవిద్య దూరం చేస్తున్న చంద్రబాబు

పీలేరు అక్టోబర్ 21 ప్రభాతవార్త:



సిఎం చంద్రబాబు మెడికల్ కాలేజీలను ప్రయివేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తూ పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తలపుల, జాండ్ల, గూడరేవుపల్లె పంచాయతీలలో మెడికల్ కాలేజీలను ప్రయివేట్ సంస్థలకు అప్పగించరాదని కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని 7 మెడికల్ కళాశాలల నిర్మాణం పూర్తైందని, 10 కళాశాలల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. మరో రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే కళాశాలల నిర్మాణాలు పూర్తి అవుతాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతగాని తనంతో పేద, మధ్య తరగతి విద్యార్థుల ప్రయోజనాలు పట్టించుకోకుండా మెడికల్ కళాశాలలను ప్రయివేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి ప్రయివేట్ వ్యక్తులకు ఇచ్చే ఆలోచన మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఎన్.వి. చలపతి, ఎంపీటీసీలు వెంకటరమణనాయుడు, అమరనాథరెడ్డి, చిట్టెమ్మ. సర్పంచ్ నీలిమ, నాయకులు చక్రపాణి రెడ్డి. కేశవరెడ్డి, మస్తాన్, భరత్రెడ్డి. అమరనాథనాయుడు తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లె క్షేత్రంలో కార్తీక మాసోత్సవం..

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 21, ప్రభాతవార్త:

ఉప్పరపల్లె క్షేత్రంలో మంగకార్తీక మాసోత్సవ పూజలు నిర్వహించినట్లు క్షేత్ర నిర్వాహకులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో శుక్రవారం వరకు జరుగుతాయని సాయంత్రం ఆకాశ దీపం, కార్తీక పురాణ పఠనం, మహా మంగళహారతి నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ప్రజలు అప్రమత్తండా ఉండాలి

పీలేరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త:



పించా నదిని పరిశీలిస్తున్న తహశీల్దార్

వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తండా ఉండాలని తహశీల్దార్ ఎం. శివకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని నూనెవాండ్లపల్లె మార్గంలోని పింఛా నదిని, అలాగే గూడరేవుపల్లె పంచాయతీ బెస్తపల్లెవద్ద వంకను, చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పింఛానది తోపాటు, వంకలు, వాగులు ఉధృతంగా ప్రవహించే ప్రమాదం ఉందన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలు రోడ్డు దాటడానికి కూడా వీలులేదని హెచ్చరికలు జారీ చేశారు. వర్షాల కారణంగా ఏవైనా అత్యవసర సంఘటనలు జరిగితే తహశీల్దార్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మురగయ్య, వీఆర్వో నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

ప్రొద్దుటూరు అక్టోబర్ 21 ప్రభాతవార్త



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆదేశాలతో కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో వైసిపి బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు నల్లజేసి జంగమయ్య యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగమయ్య యాదవ్ ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రజలకు వివరిస్తూ సంతకాల కార్యక్రమం చేపట్టారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం వల్ల రాష్ట్రంలోని పేద విద్యార్థులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తక్షణమే కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు మెంబర్ కటారు స్వాతి కటారు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులకు ఘన నివాళి

పీలేరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త:



నివాళులర్పిస్తున్న పోలీస్ సిబ్బంది

పోలీస్ అమర వీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకుని స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఎంతోమంది పోలీసులు విధి నిర్వహణలో తమ ప్రతిజ్ఞకు కట్టుబడి సమాజ రక్షణకు ప్రాణాలు అర్పించారని పేర్కొన్నారు. అలాంటి వారు చేసిన సేవలు వెల కట్టలేనివని తెలిపారు. పోలీస్ సిబ్బంది సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రామ్మూర్తి ,విశ్వనాథ్ ,రాధాకృష్ణ, ధనుంజయ. పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

మదనపల్లె క్రైమ్ అక్టోబర్ 21 ప్రభాతవార్త.

కుటుంబ కలహాలతో ఓ మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం మదనపల్లి మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి మండలం వేంపల్లి పంచాయతీ రాగిమాకులపల్లె కు చెందిన విశ్వనాధ రెడ్డి, భార్య శారదమ్మ (42)లు వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. వీరి వ్యవసాయ పొలంలో ఆవుల షెడ్డు ఏర్పాటు చేయాలనుకున్నారు. ఇందుకోసం బంగారం ను బ్యాంకులో తాకట్టు పెడదామని విశ్వనాథరెడ్డి భార్యను అడిగాడు. బంగారం ను తాకట్టు పెట్టడానికి శారదమ్మ అంగీకరించకపోవడంతో వీరిద్దరి మధ్య ఘర్షణ జరిగింది. దీంతో మనస్థాపం చెందిన శారదమ్మ ఇంట్లో ఉన్న పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహమును శవం పరీక్షల నిమిత్తం మార్చురీకి తరలించారు. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మండల ప్రజలకు పోలీస్ వారి హెచ్చరిక

నిమ్మనపల్లి అక్టోబర్ 21 ప్రభాతవార్త



మండలంలో ఉన్న బహుదా ప్రాజెక్టు, బహుదా నది పరివాహక ప్రాంతాల వద్దకు ప్రజలు ఎవరు వెళ్ళవద్దు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా బహుదా ప్రాజెక్టుకు వరద నీరు పెరుగుతుండడంతో, ప్రాజెక్టు కూడా పూర్తిస్థాయిలో నిండుతున్నాది. రానున్న మూడు రోజుల్లో కూడా భారీ వర్షాలు పడనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు కూడా చేయడం జరిగింది. ఇప్పటికే మండలంలో అహోబిలనాయుని చెరువు పూర్తిస్థాయిలో నిండి మొరవపోతునాది. బహుదా నది కూడా పూర్తిస్థాయి నీటి మట్టానికి చెరువులో ఉంది. కావున దయచేసి ప్రజలు, సందర్శకులు, విద్యార్థులు ఎవరో కూడా ప్రాజెక్టు సందర్శించడానికి, ఈత కోసం, చేపల వేట కోసం వెళ్లవద్దు, అలా వెళ్లడానికి అనుమతించబడదు. తల్లిదండ్రులు తమ పిల్లలను నీటి ప్రమాదాల నుంచి కాపాడుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బహుదా నది పరివాహక ప్రాంతాలలోకి కూడా ప్రజలు, చేపల వేటకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలి. ఉపాధ్యాయులకు కూడా పాఠశాల సమయంలో విద్యార్థుల పై తగు జాగ్రత్తలు తీసుకొని సమీపంలోని చెరువులు, కుంటలు, బహుదా నది లోకి వెళ్లకుండా చూసుకోవాలి. వీఆర్వోలు, పోలీస్ అధికారులు నిండుతున్న చెరువులు, బహుదా ప్రాజెక్టు, బహుదా నది పరివాహక ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేయాలి. ఇప్పటికే పోలీస్ శాఖ బహుదా ప్రాజెక్టు, నది, అహోబిలనాయిని చెరువు వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసింది. నీటి ప్రమాదాలను అరికట్టడానికి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.

## రీ సర్వేని పకడ్బందీగా జరిగేలా చర్యలు

కలికిరి, అక్టోబరు 21, ప్రభాతవార్త:

రీ సర్వేని పకడ్బందీ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణారెడ్డి, సర్వేయర్ రెడ్డప్పలు తెలిపారు. మర్రికుంటపల్లె పంచాయతీలో రైతులు ప్రభుత్వ భూములకు సంబంధించి ప్రభుత్వం రీ సర్వే నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. రీ సర్వే నిర్వహించే ముందు నోటీసుల ద్వారా రైతులకు సమాచారం అందించాలన్నది ప్రభుత్వ ఆదేశాలు. కానీ మర్రికుంటపల్లె పంచాయతీలో రీ సర్వేపై నోటీసులు రైతులకు అందించడంలో క్షేత్రస్థాయిలో కొన్ని సమస్యలు రావడంతో రీ సర్వేపై రైతులు అసంతృప్తి చెందడం పత్రికల్లో రావడం జరిగింది. దీంతో స్పందించిన అధికారులు రీ సర్వేపై రీ సర్వే పకబ్బందీగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్షేత్రస్థాయి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. రీ సర్వేపై రైతులకు నోటీసులు అందించడంతో పాటు రిజిస్టరులో వారి సంతకాలు తీసుకునేలా చర్యలు తీసుకోవడంతో రీ సర్వేపై రైతులకు సమాచారం అందుతున్నది. ఇప్పటికే మర్రికుంటపల్లె పంచాయతీలో సుమారు వెయ్యి ఎకరాలు భూములు సర్వే బృందం రీ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు తమ భూముల రికార్డులు రీ సర్వే బృందానికి అందించి తమ భూములు రీ సర్వే చేయించుకోవాలని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణారెడ్డి, మండల సర్వేయర్ రెడ్డప్పలు తెలిపారు. ఈ సర్వేలో వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి




**బద్వేలు అర్బన్ ,అక్టోబర్ 21, ప్రభాత వార్త**

ప్రజల రక్షణ మరియు శాంతి కోసం విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని బద్వేలు అర్బన్, రూరల్ సిఐలు లింగప్ప, కృష్ణయ్యలు పేర్కొన్నారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో అమర్ జవాన్ స్మారక స్తూపం వద్ద పూలమాలలు వేసి పోలీసు సిబ్బంది ఘన నివాళులు అర్పించారు. అనంతరం సిఐలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం ద్వారా దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ సిబ్బందిని స్మరించుకుంటామన్నారు. పోలీస్ సిబ్బంది మన సమాజ భద్రతకు, రక్షణ కవచం లాంటివారన్నారు. వారు కుటుంబం, వ్యక్తిగత జీవితం పక్కనపెట్టి ప్రజల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారనీ, దేశ సేవలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం. వారి సేవలు, నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. ఇలాంటి అమరుల కుటుంబాలకు సమాజం ఎల్లప్పుడూ అండగా నిలవాలని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరులకు జోహార్లు తెలిపారు. అనంతరం స్థూపం వద్ద కొంతసేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షానికి నష్టపోతున్న టమోటా రైతులు

**తంబళ్లపల్లె అక్టోబర్ 21 ప్రభాతవార్త ః**



మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు టమోటా పంట పూర్తిగా దెబ్బతిని రైతులకు నష్టాలు మిగిల్చింది. మండలంలోని గుండ్లపల్లి, గంగిరెడ్డిపల్లి, దిగువపాలెం, కొటాల, ఆర్ఎన్ తండా, జుంజురపెంట, గోపి దిన్నె, తంబళ్లపల్లె, పంచాలమర్రి, కోసువారిపల్లె, బాలిరెడ్డిగారి పల్లి, కన్నె మడుగు, ఎద్దులవారిపల్లె, రేణిమకులపల్లి పంచాయతీలలో వందలాది ఎకరాల టమోటా పంట లో నీరు నిలిచిపోవడం తోపాటు పూత పిండి రాలి టమోటా కాయలు కుళ్లిపోతున్నాయి. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఆదాయం కోసం ఎదురుచూసిన టమోటా రైతుకు ఈ భారీ వర్షం వల్ల పూర్తిగా నష్టాల రుచి చూపించింది. టమోటా పంట నష్టంతో రైతులు కుదేలయ్యారు. ప్రభుత్వం వెంటనే భారీ వర్షంతో నష్టపోయిన టమోటా రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని స్థానిక టమోటా రైతులు కోరుతున్నారు.

## పెద్దేరు ప్రాజెక్ట్‌కు ఊపందుకున్న మొరువ



**తంబళ్లపల్లె అక్టోబర్ 21 ప్రభాతవార్త ః**

మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దేరు ప్రాజెక్టుతో పాటు మండలంలోని పలు చెరువులు మొరవలు పోయి నీటితో కళకళలాడుతున్నాయి. పెద్దేరు ప్రాజెక్టు మొరువ చూడటానికి మంగళవారం మదనపల్లె, కదిరి నియోజకవర్గాల పరిధిలోని వందలాదిమంది పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివచ్చి పెద్దేరు మొరవ తో పాటు పార్కులలో సందడి చేసి ఆస్వాదిస్తున్నారు. మండలంలోని పలు చెరువులకు నీరు చేరడంతో రబీ వరి పంట సాగు కోసం రైతులు సమాయత్తమవుతున్నారు.

## సత్తాచాటిన జ్ఞానాంబిక విద్యార్థులు



విజేతలను అభినందిస్తున్న కరస్పాండెంట్

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 21 ప్రభాతవార్త :**

తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో నిర్వహించిన యువతరంగ్ -25 (ఇంటర్ కొలేజీయేట్ యూత్ ఫెస్టివల్) పోటీల్లో శ్రీజ్ఞానాంబిక విద్యార్థులు సత్తాచాటినట్లు కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్ తెలిపారు. మంగళవారం క్రీడల్లో ప్రతిభకనబరిచన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ ఈనెల 16 నుంచి 18 వరకూ మూడు రోజుల పాటు జరిగిన క్రీడల్లో 37 కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరి తర్వలో చెన్నైలో జరిగే అంతర్ విశ్వవిద్యాలయ యువజన ఉత్సవాలకు ఎంపిక కావటం జరిగిందన్నారు. తిరుపతిలో జరిగిన జానపదనృత్యం, ఫోక్ అర్కెస్ట్రా, వెస్ట్రన్‌గ్రూప్ సాంగ్ పోటీల్లో మొదటిస్థానం సాధించగా, లైట్‌వోకల్, క్రియేటివ్ కొరియోగ్రఫీ, గ్రూప్ సాంగ్, స్పాట్ పెయింటింగ్, రంగోలి పోటీల్లో ద్వితీయస్థానం, స్కిట్ పోటీల్లో తృతీయ స్థానంలో నిలవటం జరిగిందన్నారు. ఈపోటీల్లో పాల్గొన్న విజేతలకు డ్యాన్స్ మాస్టర్ సురేష్, డప్పు మాస్టర్ రామ్మోహన్, హరి, కీబోర్డ్ మాస్టర్ మురళిలు శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. విజేతలను, మాస్టర్లను కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్ర లు అభిందనించారు.

## వైభవంగా దీపావళి పండగ వేడుకలు

**మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :**

పట్టణంలో సోమ, మంగళ రెండురోజులు పాటు ప్రజలు దీపావళి పండగ వేడుకలను వైభవంగా జరుపుకొన్నారు. సోమవారం రాత్రి బాణసంచాపేల్చి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకొన్నారు. అదే విధంగా మంగళవారం ఉదయం ఆలయాలకు వెళ్ళి నోముల పండుగను కూడా భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. పట్టణంలోని మడికయ్యల శివాలయంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని నోముల పండగకు సంబంధించి కేధారినాథ్ నోములు నోచారు. ఇళ్ళల్లో పూజలు నిర్వహించి దీపావళి సంబరాలను జరుపుకోవడం జరిగింది. వ్యాపారస్తులు వ్యాపార దుకాణాల వద్ద పెద్దఎత్తున పూజలు చేయడం జరిగింది. రెండురోజులు పాటు దీపావళి పండుగను నియోజకవర్గంలో ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్, జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ రాందాస్‌చౌదరి జరుపుకున్నారు.



ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

## గుంతలమయంగా రెడ్డీస్‌కాలనీ రోడ్లు

**మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :**



వర్షపు నీటితో గుంతలమయంగా ఉన్న రోడ్డు

మున్సిపాలిటి పరిధిలోని రెడ్డీస్‌కాలనీ ఎక్సటేన్షన్‌రోడ్డు గుంతల మయంగా ఉండడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో రోడ్డు పొడవునా పెదపెద్ద గుంతలు పడడంతో వర్షపునీరు నిల్వ ఉండడం వల్ల వాహనదారులతో పాటు పాదచారాలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఏగ్రేడ్ మున్సిపాలిటిగా ఉన్న పట్టణంలో ఎటు చూసినా రోడ్లన్నీ గుంతలమయంగా ఉన్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలు వల్ల బురదనీరంతా రోడ్లపై ప్రవహిస్తుండడంతో గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో ద్విచక్రవాహనదారులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. రెడ్డీస్‌కాలనీ ఎక్సటేష్షన్ పైన పలు నివాసాలు ఉండడం మట్టిరోడ్డుతో ఇబ్బందులు పడుతున్నారు. పట్టణ శివారు ప్రాంతాల్లో కూడా ఇప్పటికి తారురోడ్లు, సిసిరోడ్లు, డ్రైనేజి కాలువలు లేక పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిదులు స్పందించి గుంతలమయంగా ఉన్న రోడ్లుకు మరమ్మత్తులు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## హాకీ పోటీలకు విద్యార్థి, కోచ్‌లు

**గాలివీడు, అక్టోబర్ 21(ప్రభాతవార్త):**



రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు రవిచంద్ర సీబీఎస్ పాఠశాల విద్యార్థి తహసీన్, కోచ్‌గా వ్యాయామ ఉపాధ్యాయురాలు పద్మ ఎంపికయ్యారని పాఠశాల యాజమాన్యం షింటోఇమ్మనుయల్, సైజుథామస్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం కడపలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్-14 విభాగంలో 9వ తరగతి చదువుతున్న తహసీన్, అలాగే పీఈటీ ఉపాధ్యాయురాలు పద్మ అత్యంత ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడం గర్వకారణంగా ఉందన్నారు. వీరిరువురు ఈ నెల 25 నుండి 27వ తేదీల వరకు చంద్రగిరిలో జరిగే రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో పాల్గొననున్నారు. వీరిరువురు ఎంపికవ్వడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ లిజాజాయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అండర్ 19 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

**పీలేరు అక్టోబర్ 21 ప్రభాతవార్త:**



వెంకటరమణ విద్యార్థి

మండలంలోని కొత్త మంచూరు ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి వెంకట్రమణ అండర్19 రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం ప్రకాష్ పీడీ రెడ్డివరప్రసాద్లు మంగళవారం తెలిపారు ఇటీవల జరిగిన చిత్తూరు జిల్లా జట్టు ఎంపికలో విశేష ప్రతిభ కనబరిచిన ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు. త్వరలో కర్నూల్లో జరగనున్న రాష్ట్రస్థాయి రగ్బీపోటీల్లో పాల్గొననున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వెంకట్రమణను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కేదారేశ్వరస్వామి వ్రతం



నోములవ్రతంలో పాల్గొన్న మహిళాభక్తులు

**పీలేరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

స్థానిక బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో దీపావళి అమావాస్యను పురష్కరించుకుని మహిళలు కేదారేశ్వరస్వామి వ్రతం భక్తి శ్రద్దలతో చేపట్టారు. మంగళవారం ఉదయం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేపట్టారు. అనంతరం పలువురు మహిళా భక్తులు ఆలయంలో కేదారేశ్వరస్వామి వ్రతం చేపట్టి నోములు నోచుకున్నారు. నోము దారాలు ధరించారు. ఆలయ ప్రధాన అర్చకులు కుమారస్వామి నోముల వ్రతం గూర్చి కథను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## అమరవీరుల సంస్మరణ ధినోత్సవం విజయవంతం

**కలికిరి, అక్టోబరు 21, ప్రభాతవార్త:**

మండలంలో మంగళవారం పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని కలికిరి సీఐ అనిల్‌కుమార్ పర్యవేక్షణలో పోలీసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలు ఉంచి నివాళులు అర్పించారు. సమాజంలో శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన త్యాగమూర్తుల సేవలు స్మరించుకొని వారికి నివాళులు అర్పించారు. దీంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్ల మదనమోహన్‌రెడ్డి, రఫి, కానిస్టేబుళ్ల తదితరులు పాల్గొన్నారు.



## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



**రాయచోటి అక్టోబర్ 21ప్రభాతవార్త**

పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ సుబ్రమణ్యం కోరారు. మంగళవారం మధ్యాహ్నం గున్నికుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పలు ప్రశ్నలు వేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. కష్టమైన సబ్జెక్టులను ఇష్టంగా చదవాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు తప్పనిసరిగా అపార్ ఐడిని 100 శాతం పూర్తి చేయాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారం నిర్వహించాలన్నారు. అనంతరం పాఠశాలకు కంప్యూటర్లు వితరణగా ఇచ్చిన జనార్ధన రాజును, వెయ్యి లీటర్ల నీళ్ల ట్యాంకును వితరణగా ఇచ్చిన వెంకట్రామిరెడ్డి లను డీఈఓ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిజికే రామచంద్ర రాజు, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు, డైట్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యకు తక్షణ స్పందన



**చిన్నమండెం అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం ఉదయం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పెద్ద ఎత్తున దీపావళి వెలుగులు

**మైదుకూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**



పట్టణ గ్రామాలలో దీపావళి పండుగను మహిళలు గృహంలో దీపాలు వెలిగించి ఇంటికి వెలుగును నింపడంతో పాటు లక్ష్మీదేవిని ఆహ్వానించారు. పెద్దలు, యువత, దీపావళిని పురస్కరించుకొని టపాసుల షాపులలో కాకర వత్తులు, భూ చక్రాలు, చిచ్చు బుడ్లు, చే తాళ్ళు, రాకెట్లు, అబ్బురపరిచే మెరిమెట్ల గొలిపే టపాసులు, రాత్రి మబ్బుల్లో రంగురంగుల కలర్స్ తో పేల్చే టపాసులతో ఆనందోత్సవాల సందడితో కుటుంబం అంతా ఆకాశమంత వెలుగును నింపారు. విద్యార్థులు యువత పెద్ద ఎత్తున దీపావళి పండుగ జరుపుకున్నారు.

### దీపావళికి నియంత్రణలేని టపాసుల రేట్లు

దీపావళి పండగ పురస్కరించుకొని టపాసుల షాపులలో పెద్ద ఎత్తున యువత విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో టపాసులు కొనడానికి వెళితే నియంత్రణ లేని రేట్లతో అధికంగా వస్తువులు చేశారు. టపాసుల సంబంధించిన నియంత్రణ అధికారులు నిబంధనల ప్రకారం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అధిక రేట్లను నియంత్రించడం. అధిక శబ్దం, కాలుష్యం, పై కూడా కఠిన చర్యలు తీసుకోవడం. టపాసులపై ఎం ఆర్ పి రేట్లు అధికంగా ముద్రించడం నియంత్రణ లేని వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల వేడుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యత గల టపాసులు తయారీలో జాగ్రత్తలు, ప్రజలకు అందుబాటులో ఉండే రేట్లు వ్యాపారం పై ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలని యువత వేడుకుంటున్నారు.

## అమయ్య జీతాలు వచ్చేసాయి

**ఆనందంలో వేంపల్లి పంచాయతీ సిబ్బంది..**



**వేంపల్లి :అక్టోబర్ :21:(ప్రభాతవార్త)**

గత ఏడు నెలల నుండి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న పంచాయతీ సిబ్బందికు ఏడు నెలల జీతాలు రావడంతో వేంపల్లి పంచాయతీ సిబ్బంది ఆనందం హర్షం వ్యక్తం చేశారు. వేంపల్లి పంచాయతీలో ఎంతో మంది కార్యదర్శులు ఇలా వచ్చి ఆలా వెళ్లారే తప్ప మనకు జీతాలు ఇవ్వడం లో న్యాయం చెయ్యలేదని వారు భాద పడ్డారు.. చిట్టా చివరికి నాగభూషణం రెడ్డి ఏవో గా రావడం మనకు జీతం ఇవ్వడం జరిగిందని వారు తెలిజేశారు.సుమారు 78 మంది పంచాయతీ సిబ్బందికు గాను 22 లక్షల రూపాయలు చిల్లించి నట్లు పంచాయతీ కార్యదర్శి నాగభూషణరెడ్డి తెలిపారు. పంచాయతీ సిబ్బంది కు జీతాలే కాకుండ ఆయన ఛార్జ్ తీసుకొని వేంపల్లి లో నీ పంచాయతీ కు సంబంధించిన అన్ని సమస్య లు తీరుస్తున్నారని వేంపల్లి ప్రజలు హర్షం వెక్తమ్ చేశారు.

## పరిశుద్ధ పౌలు ఆలయ 138 వ వార్షికోత్సవం

**కలసపాడు, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు ఆలయ 138 వ వార్షికోత్సవం (తిరునాళ్ళు) డిసెంబర్ 2, 3 తేదీల్లో 2025 సందర్భంగా కలసపాడు, ఎస్పీజీ, పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు పట్టణ దేవాలయ డీనరీ చైర్మన్ రెవరెండ్ ఎం.ఆనంద్ బాబు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం చర్చి ఆవరణంలో జరిగిందని ఈ సమావేశంలో బిషప్ ది.రైట్.రెవరెండ్.కె. సంతోష్ ప్రసన్న రావు, వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ ఎం.రాజేంద్ర బాబు, అసోసియేట్ ట్రెజరర్ రెవరెండ్ బి.సామ్యూల్ బాబు, రెవరెండ్ ఎస్.ఆశిష్ గాబ్రియోల్ బాబు, రెవరెండ్.ఏ.జాన్సన్ విజయ కుమార్ బాబు, రెవరెండ్.పి.అనిల్ పాల్ చక్రవర్తి బాబు దేవాలయ కమిటీ వారు, సంఘ సభ్యులు సమావేశంలో పాల్గొంటారని. క్లుప్త దైవ సందేశాన్ని రెవరెండ్ ఏ.జాన్సన్ విజయ్ కుమార్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిషప్ రైట్. రెవరెండ్ సంతోష్ ప్రసన్న రావు మాట్లాడుతూ 138 ప్రతిష్ట పండుగ దైవ ప్రణాళికతో, దేవునికి మహిమకరంగా జరగాలని,వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు.

## కురుస్తున్న వర్షం,రైతన్నకు నష్టం



**రాజుపాళెం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

మంగళవారం ఉదయం నుంచి ఆడపాదడప కురిసిన వర్షం, సాయంత్రము నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో రైతన్నకు నష్టం మిగులుతుందని తాను పడిన కష్టానికి ఫలితం ఉండదని ఆందోళన చెందుతున్నారు. సాగు చేసిన పంటలకు, సాగు చేయవలసిన పంటలకు ఈ వర్షం నష్టం కలిగిస్తుందని రైతులు దిగులు పడిపోతున్నారు. ఈ ఏడాది వర్షాలు అధికం కావడంతో సాగులో ఖర్చు అధికమవుతున్నది. కలుపు విపరీతంగా పడి దానిని నివారించుకొనుటకు, పంటను కాపాడుకొనుటకు ఖర్చులు అధికమై గుదిబండగా మారింది. సాగు చేసిన పంట అధిక వర్షాలతో చీడపీడలు అధికమై పంటను కాపాడుకొనుటకు నానా తంటాలు పడవలసి వస్తున్నది. రబీ సీజన్లో సాగుచేసిన మినుము మొలక దశలో ఉన్నది. అధిక వర్షాలతో పంట నాశనం కావడంతో ఒకటికి రెండుసార్లు విత్తనం విత్తుకోవాల్సి వచ్చింది. సాగు చేయవలసిన సెనగ పంట పొలాల్లో సేద్యం చేసుకొనుటకు సాధ్యం కాక కలుపులు అధికమై కలుపు నివారణ మందులు ఒకటికి రెండుసార్లు పిచికారి చేయవలసి వస్తున్నది. ఇప్పుడు అల్పపీడనం అంటూ రెండు, మూడు రోజులు వర్షాలు మెండుగా కురుస్తుందని వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతులు భయాందోళన చెందుతున్నారు. ఈ ఏడాది వ్యవసాయం అధిక వర్షాలతో కుదేలైంది. రైతుకు వ్యయము ప్రయాస అధికమై కష్టాలు నష్టాలు మిగులుస్తుందని ఆందోళనలో ఉన్నారు.

## బస్సు షెల్టర్‌ను పరిశీలించిన డిపో మేనేజర్



**దువ్వూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులో ఇటీవల ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించిన బస్ షెల్టర్‌ను మైదుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీలత మంగళవారం పరిశీలించారు. బస్ షెల్టర్ ప్రారంభించిన తర్వాత ఆర్టిసి బస్సులు ఆ ప్రదేశంలో నిలబడటం లేదని పలువురు ఫోన్ ద్వారా డిపో మేనేజర్ కు తెలిపారు. ఆమె మంగళవారం వచ్చి బస్ షెల్టర్ ను పరిశీలించి, బస్సులు ఎక్కడెక్కడ నిలబడాలి, బస్సు షెల్టర్ ను ప్రయాణికులకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించారని, బస్సులు కూడా రెండు, మూడు రోజుల్లో ఈ ప్రదేశం వద్దే నిలిపేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. బస్సు షెల్టర్ లో సుమారు 35 మంది కూర్చునేందుకు అలాగే ఫ్యాన్లు, త్రాగునీరు, విద్యుత్ ను ఏర్పాటు చేయడంతో ప్రయాణికులకు చాలా సౌకర్యంగా ఉందని పేర్కొన్నారు. రెండు రోజుల్లో దువ్వూరులో తిరిగే ఆర్టీసీ బస్సులు షెల్టర్ వద్ద నిలిపే విధంగా సూచనలు చేస్తామని తెలిపారు. ఆమె వెంట ఏడిఏ విజయమ్మ, ఏడిసి లక్షుమయ్య, టౌన్ ఇన్చార్జి పాపినేని రాంబాబు, రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## అమరవీరుడు రాజేష్‌కు నివాళులు..



**బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 21 ప్రభాతవార్త:**

మండలంలోని పాపిరెడ్డిపల్లి లోని వీర జవాన్ రాజేష్ వర్ధంతి సందర్భంగా తల్లిదండ్రులకు సతీమణి స్వాతికి వస్త్రాలను ఆర్మీ జవాన్లు అందజేశారు. అనంతరం కలికిరి 53వ బెటాలియం అన్నమయ్య జిల్లా జవానులు శ్రీనివాసులు సత్య సాయిరాజేష్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అందజేశారు. అనంతరం తెదేపా సీనియర్ నాయకులు శ్రీ యపురెడ్డి శ్రీనివాసులురెడ్డి పెంచలరెడ్డి తో కలిసి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నారాయణ చలపతి, ఎంఈ ఎఫ్ మండల అధ్యక్షులు కొడవటికంటి, గురవయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు సగిలి ఆంథోని మున్నెల్లి గురు ప్రసాద్ తో పాటు అమరవీరుడు రాజేష్ కుటుంబ సభ్యులు కలిసి ఆర్మీ జవాన్లకు ఘన సన్మానం చేశారు.

## యువత సేవా కార్యక్రమం

**చిట్వేలి,అక్టోబర్ 21,ప్రభాతవార్త:**

ఓబులవారిపల్లి మండల పరిధిలోని వై కోట గ్రామ జనసేన యువత ఆదివారం దీపావళి పండుగ సందర్భంగా తమ గ్రామంలోని రెండు నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి పదివేల నగదు పదివేలు విలువచేసే నిత్యవసర వస్తువులను వితరణగా ఇచ్చారు. వారు మాట్లాడుతూ తమ గ్రామంలోని కువైట్ జనసేన యువత మరియు ఎర్రంశెట్టి హరిబాబు సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పేదవారికి సహాయం చేసి తోడ్పాటు అందించడమే నిజమైన దీపావళి అని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు అందించే దిశగా తాము కృషి చేఇస్తామని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు జనసేన యువతకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన యువత నల్లంశెట్టి కిషోర్, కొండేటి మనోజ్, అంకిపల్లి హరి, కేతంశెట్టి సుబ్రహ్మణ్యం, ఉపేంద్ర, సుమన్, యశ్వంత్ స్థానిక జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శాంతి భద్రతల్లో పోలీసు వ్యవస్థ కీలకం

**వేంపల్లి అక్టోబర్ 21:(ప్రభాత వార్త):**

ప్రజా స్వామ్యం పరిరక్షణ,శాంతిభద్రతల విషయంలో నిరంతరం విధుల్లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది సేవలు వెలకట్టలేనివని జనసేనపార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత ఛలో పీఠాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ కొనియాడారు. ప్రజల ధన,మా న,ప్రాణాల ను రక్షించే క్రమంలో ప్రాణాలు సైతం అర్పించారని, ప్రాణ త్యాగం చేసిన అమరులైన పోలీసులకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద ఆయన పుష్పగుచ్చాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా డా దాసరి రవిశంకర్ మాట్లా డుతూ పోలీసు యూని ఫార్మ్ కు సమాజం లో అత్యంత గౌరవం ఉందన్నారు. పోలీసు శాఖలో విధులు సంక్లిష్టంగా ఉంటాయన్నారు. దేశానికి సైనికులు, పోలీసు వ్యవస్థ రెండు కళ్ళు వంటివని అన్నారు.ఆ కళ్ళు బాగున్నపుడే సమాజం సురక్షితంగా ఉంటుం దన్నారు. సైనికులు దేశ సరిహ ద్దుల్లో, పోలీసులు దేశంలోని అంతర్గత శాంతిభద్రతల సంరక్షణకై విధి నిర్వహణ చేస్తూ ప్రజలు ప్రశాంతంగా జీవించేలా కృషి చేస్తున్నారన్నారు.